Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED

స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును

సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 71 | W ednesday 12.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి : 6 | సంచిక : 71 | బుధవారం 12. 02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

కాంట్రాక్టులు పొందడం కోసమే...

## రమేశ్ వ్యాఖ్యలు

: మిథున్ రెడ్డి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఢిల్లీ లిక్కర్ స్కాంను మించి పోయేలా ఏపీలో అతి భారీ లిక్కర్ స్కాం జరిగిందని బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఇవాళ లోక్ సభ జీరో అవర్ లో ఆరోపించిన సంగతి తెలిసిందే. రూ.2,500 కోట్ల ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే అంతకు 10 రెట్లు లిక్కర్ స్కాం ఏపీలో జరిగిందని అన్నారు. అయితే, సీఎం రమేశ్ వ్యాఖ్యలను వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అడ్డుకున్నారు. చంద్రబాబు నుంచి కాంట్రాక్టులు పొందడానికే సీఎం రమేశ్ ఇలాంటి నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. సీఎం రమేశ్ తీరు చూస్తుంటే ఆయన బీజేపీ ఎంపీగా వ్యవహరిస్తున్నట్టు లేదని... టీడీపీ కోసం పనిచేస్తున్నట్టుందని విమర్శించారు. ఏపీలో మార్గదర్శి స్కామ్ అతి పెద్దదని మిథున్ రెడ్డి పేర్కొన్నారు.

ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం...

## 10 రెట్లు పెద్దది

: లోక్ సభలో సీఎం రమేశ్






అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ ఇవాళ లోక్ సభ జీరో అవర్ లో కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో భారీ లిక్కర్ స్కాం జరిగిందని అన్నారు. రూ.2,500 కోట్ల ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం 10 రెట్లు పెద్దది అని వెల్లడించారు. 2019-2024 మధ్య కాలంలో మద్యం విధానాన్ని మార్చారని ఆరోపించారు. ప్రైవేటు దుకాణాలను మద్యం అమ్మకాల బాధ్యతల నుంచి తప్పించి, ఆ బాధ్యతను ప్రభుత్వ దుకాణాలకు

మిగతా 2 లో

అధికారుల దురుసు ప్రవర్తన కారణంగా ప్రభుత్వానికి...

# చెడ్డ పేరు వస్తోంది



- అలా చేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు... అధికారులకు సీఎం చంద్రబాబు కీలక సూచన!
- ప్రజల బాధలు, సమస్యలను అధికారులు ఓపికతో వినాలన్న చంద్రబాబు
- కొందరు అధికారుల దురుసు ప్రవర్తన కారణంగా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తోందన్న సీఎం
- ఇలా చేయడం వల్ల మంచి చేసినా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని వ్యాఖ్య
- గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం..
- 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం లేదు: సీఎం చంద్రబాబు
- గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామంటూ చంద్రబాబు ట్వీట్
- గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలని తెచ్చిన 1/70 చట్టాన్ని మార్చబోమని వెల్లడి
- తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని గిరిజనులకు సీఎం సూచన
- ఆ బాలుడి ఫ్యామిలీకి అన్ని విధాలా అండగా ఉంటాం: సీఎం చంద్రబాబు
- శ్రీకాకుళం జిల్లా కాపుగోదాయవలసకు చెందిన పదేళ్ల బాలుడు అరుదైన వ్యాధితో బ్రెయిన్ డెడ్
- అతని అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చిన పేరెంట్స్
- రెండు కళ్లు, రెండు కిడ్నీలు, లివర్ ను సేకరించి అవసరం ఉన్న కొందరికి అమర్చిన డాక్టర్లు
- ఈ ఘటనపై తాజాగా 'ఎక్స్' వేదికగా స్పందించిన సీఎం చంద్రబాబు

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రజలు తమ వద్దకు వచ్చినప్పుడు వారి సమస్యలు, బాధలను ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఓపికతో వినాలని, వారితో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. కొంతమంది అధికారులు, సిబ్బంది ప్రజలతో దురుసుగా ప్రవర్తించే తీరు వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు

మిగతా 2 లో

రేవంత్ రెడ్డికి...

# రోషం లేదు

అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్

మిగతా 2 లో

మద్యం ధరల పెంపుపై...

# తప్పుడు ప్రచారం

బెల్ట్ షాపులు నిర్వహిస్తే.. కేసు నమోదు : మంత్రి



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** మద్యం ధరల పెంపుపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మండిపడ్డారు. 2019 నుంచి 2024 వరకు.. ఈ మధ్య కాలంలో మద్యం విషయంలో వైఎస్ జగన్ ఏమీ చేశాడో అందరు చూశారని ఆయన గుర్తు చేశారు. తాము మద్యం పాలసీపై పారదర్శకంగా ముందుకు వెళు తున్నామన్నారు. మంగళవారం అమరావతిలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ధరలు పెంచడానికి అనేక రకాల మద్యాన్ని తీసుకు వచ్చారని చెప్పారు. గతంలో పనికి మాలిన చెత్త మద్యాన్ని విక్రయించారని ఆయన విమర్శించారు. తాము మాత్రం రిటైలర్ మార్జిన్ 15 శాతం ఉండాలని భావించామన్నారు. తాము ప్రతి బాటిల్‌పై రూ. 10 మాత్రమే పెంచామన్నారు. గత మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోందని.. అవన్నీ బయటికి

మిగతా 2 లో

ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా.....

# పోరాటం కొనసాగుతోంది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మంద కృష్ణ మాదిగ భేటీ
రేవంత్ రెడ్డి ఎమ్మార్పీఎస్‌కు అండగా నిలిచారు, సోదరుడిగా నేనూ అండగా నిలుస్తా!: మంద కృష్ణ మాదిగ
రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తానని సీఎం చెప్పారన్న మంద కృష్ణ

హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వివిధ సందర్భాల్లో ఎమ్మార్పీ ఎస్‌కు అండగా నిలిచారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థా పక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ముఖ్యమంత్రికి ఒక సోదరుడిగా తానూ అండగా ఉంటానన్నారు. రాజకీ

మిగతా 2 లో



సుప్రీంకోర్టు వ్యాఖ్యలు వైసీపీకి...

# చెంపపెట్టు : పుల్లారావు

క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తులు పార్టీలను ఎలా నడుపుతారని సుప్రీంకోర్టు ప్రశ్న
వైసీపీని జగన్ హత్యా రాజకీయాల పునాదులపై నిర్మించారన్న ప్రత్తిపాటి
హత్యలు చేసి దర్జాగా పాలన సాగించారని మండిపాటు



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** నేరమయ రాజకీయాలపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. క్రిమినల్ కేసులు ఉంటే ఉద్యోగాలకే అర్హత ఉండదని... అలాంటప్పుడు క్రిమినల్ కేసులు ఉన్న

మిగతా 2 లో

# సంపాదకీయం

## సౌత్ ను కూడగడుతున్న రేవంత్...

దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితుల్లో మార్పులు వస్తున్నాయి. అంతర్జాతీయంగా భారత పరపతి పెరుగుతున్నప్పటికీ.. స్వదేశంలోనే వివక్ష రాజ్యమేలుతోంది. 'సొమ్మొకడిది సోకకడిది' అన్నట్లు.. దక్షిణాది రాష్ట్రాల నుండి అధికంగా లాభాలు పొందుతున్న కేంద్ర ప్రభుత్వం.. కేటాయింపుల్లో మాత్రం ఈ రాష్ట్రాలకు మొండి చేయి చూపిస్తోంది. అంతేకాదు, దేశం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఎంతో త్యాగం చేసిన దక్షిణ భారతదేశంలో ఇప్పుడు జనాభా క్షీణిస్తోంది. ఇది, రాజకీయ ప్రాతినిధ్యంలోనూ దక్షిణాదికి నష్టం తెచ్చేలా ఉంది. జనాభా ఆధారంగా పార్లమెంటరీ సీట్ల పునర్విభజన గురించి కూడా రేవంత్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటుంబ నియంత్రణ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు ఇప్పుడు ప్రతికూల స్థితిలో ఉన్నాయి. అలాంటిది, జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపట్టి దక్షిణాదిని శిక్షించడానికి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నది రేవంత్ వ్యాఖ్యల్లో తెలుస్తోంది.తెలంగాణ లాంటి ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రాలకు.. ముఖ్యంగా, దక్షిణాది రాష్ట్రాలకు.. బిజెపి పాలనలో లేని రాష్ట్రాలకు.. కేంద్ర బిజెపి ప్రభుత్వం మద్దతు ఇవ్వడం లేదని రేవంత్ రెడ్డి అడుగుతున్న ప‌శ్న. తెలంగాణ వ1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడం కారణంగా.. మొత్తం దేశానికి ప్రయోజనం చేకూరుతుందనే వాదన మధ్య.. ఈ ప్రయత్నంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం సహకరించకపోవడం కుట్రలో భాగంగానే చూడాల్సి వస్తుంది. ఇలా, కేంద్ర విధానాలకు సంబంధించి దక్షిణాదిలో పెరుగుతున్న ఆందోళనలపై ఇటీవల కాలంలో దక్షిణాది రాష్ట్రాలు చర్చిస్తూనే ఉన్నాయి. ఇప్పుడు, రేవంత్ వ్యాఖ్యల తర్వాత.. దక్షిణాది రాష్ట్రాల రాజకీయ, ఆర్థిక ప్రయోజనాలను కాపాడుకోవడానికి.. వాటి మధ్య ఎక్కువ స్వయంప్రతిపత్తి, సహకారం ఉండాలనే పిలుపు వస్తోంది.నిజానికి, జనాభా ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే.. దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ స్థానాలు తగ్గుతాయి. దీని వల్ల, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గెలిచే సీట్లతోనే కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి దక్షిణాది రాష్ట్రాలపై ఆధారపడాల్సిన అవసరమే పార్టీలకు ఉండదు. అందుకే, జనాభా లెక్కల ప్రకారం కాకుండా.. ప్రతి రాష్ట్రానికీ 50% సీట్లు పెంచాలని సీఎం రేవంత్ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్, డైరెక్ట్‌గా ప్రధాని మోడీతోనే డిస్కస్ చేసినట్లు తెలుస్తోంది. నిజానికి, జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలని కేంద్రం ఆలోచిస్తున్నట్లు ఎప్పటి నుండో నివేదికలు వెలువడుతున్నాయి దక్షిణాది రాష్ట్రాల్లో నియోజవర్గాలు తగ్గుతాయనే ఆందోళన పెరిగింది. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా, దక్షిణాదితో పోలిస్తే ఎక్కువ లోక్‌సభ స్థానాలు, ఎక్కువ జనాభా ఉన్న ఉత్తర భారత రాష్ట్రాలకు వెళతాయి. అది ఉత్తరాదికి రాజకీయ ప్రయోజనాన్ని ఇస్తుంది. ఇక, కొత్త జన గణన తర్వాత జరగాల్సిన డీలిమిటేషన్ ప్రక్రియ, లోక్‌సభ నియోజకవర్గాలు తక్కువగా ఉండటం వల్ల జాతీయ నిర్ణయాధికారంలో దక్షిణాది రాష్ట్రాల ప్రభావం తగ్గిపోతుందనే భయం బలంగా ఉంది. అందుకే, దక్షిణాది రాష్ట్రాల సీఎంలైన ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం స్టాలిన్ ఇటీవల కాలంలో పిల్లల్ని ఎక్కువగా కనాలని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఇద్దరు సీఎంలు చేసిన విజ్ఞప్తులకు కర్ణాటక, తెలంగాణ, కేరళల నుండి కూడా మద్దతు లభించింది.దక్షిణాది రాష్ట్రాలు ఇప్పటికే పార్లమెంటులో? కేంద్ర నిధుల పంపిణీలో జనాభా సంఖ్యల ఆధారంగా ఇచ్చే పక్షపాత ధోరణిని విమర్శిస్తున్నాయి. అందుకే, జనాభాను పెంచే లక్ష్యంతో దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా పనిచేయడానికి చర్యలు కూడా తీసుకుంటున్నాయి. భారతదేశంలో వృద్ధాప్య జనాభా పెరగరడం, సంతానోత్పత్తి రేటు తగ్గిపోవడాన్ని ఇటీవలి డేటా స్పష్టం చేస్తోంది. దీని ప్రకారం, 2050 నాటికి, ప్రతి ఐదుగురిలో ఒకరు 60 ఏళ్లు పైబడి ఉంటారని తెలుస్తోంది. దక్షిణాది రాష్ట్రాల్లో అయితే ఇది మరింత ఎక్కువగా జరుగుతున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి.సంవత్సరాలుగా, దక్షిణాది రాష్ట్రాలు వారి మొత్తం సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గిపోతున్నట్లు గమనించాయి. ఇది సాధారణ స్థాయి కంటే మరింత దిగువకు పడిపోవడంతో ఆందోళనలు పెరుగుతున్నాయి. సంతానోత్పత్తి జాతీయ సగటు రేటు 2.0 కాగా, తెలంగాణలో అది 1.8 గా ఉంది. అదే ఆంధ్రప్రదేశ్‌లో అది 1.7గా ఉంది. ఇక, దక్షిణాది రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు 1.6 వద్ద జాతీయ సగటు 2 కంటే కొంచెం తక్కువగా ఉంది. సంతానోత్పత్తి రేటు 1.8 కంటే తక్కువగా ఉంటే సంబంధిత దేశ, రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల మీద ప్రభావం చూపుతుందని ముంబయ్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పాపులేషన్ సైన్సెస్ కూడా చెబుతోంది.15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన స్థాయిలతో పోల్చితే గత కొన్నేళ్లుగా రాష్ట్రాలకు ఇచ్చిన డెవల్యూషన్ చాలా తక్కువగా ఉందని దక్షిణాది రాష్ట్రాలు ఎప్పుడూ ఫిర్యాదు చేస్తూనే ఉన్నాయి. అలాగే, తక్కువ జనాభా, ఆర్థికంగా బలమైన దక్షిణాది రాష్ట్రాలకు అధికార వికేంద్రీకరణలో కూడా వాటా తక్కువగా ఉంది. అయితే, ఈ కొలమానాల్లో బలహీనంగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాలు కేంద్ర పన్నుల్లో ఎక్కువ వాటాను పొందుతాయి. నిజానికి, దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న19.6% జనాభా నుండి దేశానికి 30% కంటే ఎక్కువ ఉఆఖతో గణనీయమైన సహకారం అందిస్తున్నారు.దక్షిణాది రాష్ట్రాలు 11వ ఆర్థిక సంఘం కింద 21% వాటా కేటాయిస్తే.. అది, 15వ ఆర్థిక సంఘం కింద కేవలం 15.8%కి పన్ను పంపిణీలో తమ వాటాను తగ్గించాయి. ఇది, 2011 జనాభా లెక్కల ఆధారంగా జరగడం వల్ల దక్షిణాది రాష్ట్రాలు సెంట్రల్ పూల్‌లో తమ ఆదాయ వాటాను కోల్పోయాయి. కాబట్టి, లోక్‌సభ స్థానాల విభజనపై ఉన్న సందేహాలను కేంద్రం పరిష్కరించాలనే డిమాండ్లు వస్తున్నాయి దక్షిణ భారత రాష్ట్రాలు కుటుంబ నియంత్రణ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాయి. జనన నియంత్రణ చర్యల నుండి మహిళలకు విద్య అందించడం వరకు, జనాభా స్థిరీకరణలో దక్షిణ భారత రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. పని చేసే వయస్సున్న జనాభా తగ్గిపోవడం వల్ల? ఆర్థిక వ్యవస్థలో సహకరించే వారి సంఖ్య తగ్గిపోతుంది. పెన్షనర్లు, ఆరోగ్య భద్రత అవసరమయ్యే వృద్ధుల నిష్పత్తి పెరుగుతూ? యువత తగ్గిపోతే ఇది కుటుంబాలపై, ప్రభుత్వాలపై ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తుంది.ఉత్తర భారత రాష్ట్రాలు తమ జనాభాను నియంత్రించడానికి ఏమీ చేయట్లేదన్నది నివేదికలు చెబుతున్న మాట. కానీ, కుటుంబ నియంత్రణ చర్యలను అమలు చేసినందుకు దక్షిణాది రాష్ట్రాలకు ఇప్పుడు సమస్యలు వస్తున్నాయి. ఇక, మోడీ ప్రభుత్వం చెబుతున్నట్లు నియోజకవర్గాల పునర్విభజన జనాభా ప్రాతిపదికనే జరిగితే? దక్షిణాది రాష్ట్రాలు అటు ఆర్థికంగానూ.. ఇటు రాజకీయంగానూ.. తీవ్రమైన నష్టం ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే, కేరళ, తమిళనాడు, కర్నాటక, ఏపీ, తెలంగాణతో పాటు.. పుదుచ్చేరీ ప్రజలు కూడా ఏకం కావాలనే పిలుపునిచ్చారు సీఎం రేవంత్.కేరళలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగం దేశవ్యాప్తంగా సంచలనాత్మక చర్చను లేవనెత్తింది. దక్షిణాది ఐక్యత ఎంత ముఖ్యమో వివరిస్తూ, రేవంత్ చేసిన వ్యాఖ్యలు, ఈ రాష్ట్రాలు కలిసికట్టుగా ఉండాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నాయి. దక్షిణాది ఏకం అయినప్పుడే హక్కులను మరింత సాధించగలవని గుర్తించే విధంగా నేతల్లో బలమైన ముద్ర వేస్తున్నాయి. ఎందుకంటే, ఆర్థిక నిధుల పంపిణీ విషయంలోనూ మోడీ ప్రభుత్వం దక్షిణాదికి విపరీతంగా అన్యాయం చేస్తోంది జనవరి నెలలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఇవ్వాల్సిన వాటాలను పంపిణీ చేసింది.

## రేవంత్ రెడ్డికి...

ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మంగళవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ క్యాడర్‌తో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 2014 తర్వాత ఖమ్మంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అసాధారణ అభివృద్ధి చేసిందని ఆయన గుర్తు చేశారు. పువ్వాడ అజయ్ లాంటి ఉత్సాహవంతమైన నాయకుడు ఓడిపోవడం బాధాకరమన్నారు. ఖమ్మం జిల్లాలోని ప్రత్యేక రాజకీయ సమీకరణాల కారణంగా బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరిగిందని తెలిపారు. ఎన్నికల్లో ఓటమి పాలైనా కూడా ప్రజలకు కష్టం వస్తే బీఆర్ఎస్ నాయకుల గులాబీ దండు ఏడాది కాలంగా వారికి అండగా ఉందని స్పష్టం చేశారు. ఖమ్మంలో వరదలు వస్తే ప్రజలకు పువ్వాడ అజయ్ గుర్తుకొచ్చాడన్నారు. ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎంతో కలిసి ముగ్గురు మంత్రులు ఉన్నారని.. కానీ వరదల సమయంలో వాళ్ల వల్ల ఒక్క పైసా కూడా ఉపయోగం లేదని కేటీఆర్ పెదవి విరిచారు. ఒక కుటుంబం వరద నీటిలో చిక్కుకుంటే కనీసం హెలికాప్టర్ తెప్పించి.. వారిని కాపాడాలన్న సోయి సైతం ఈ మంత్రులకు లేదని ఆయన పేర్కొన్నారు. కానీ ఎమ్మెల్యేల బర్త్ డేలు.. ఇతర పనికి మాలిన పనులకు మాత్రం మంత్రులు హైదరాబాద్ నుంచి కూతవేటు దూరానికి కూడా హెలికాప్టర్లలో పోతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద తగ్గు ముఖం పట్టిన తర్వాతే.. ఖమ్మంలో మంత్రులు పర్యటించారన్నారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి సైతం ఓపెన్ టాప్ జీపులో చేతులు ఊపుతూ.. కాలు కింద పెట్టకుండా అటు ఇటు తిరిగి వెళ్లిపోయాడని వ్యంగ్యంగా అన్నారు. ప్రజలు తిడుతున్న తిట్లు వింటే పౌరుషమున్న ఎవరైనా బకెట్ నీళ్లలో దూకి చచ్చేవారని కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలను ప్రస్తావిస్తూ కేటీఆర్ ఎద్దేవా చేశారు. కానీ రేవంత్ రెడ్డికి రోషం లేదు కాబట్టి అన్ని దులుపుకొని తిరుగుతున్నాడన్నారు. మా స్కూటీ ఏమైందని కాలేజీ పిల్లలు కూడా పోస్ట్ కార్డు ఉద్యమం మొదలుపెట్టారని చెప్పారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోస పోయామని అనుకోని వర్గం ఏది ఈ రాష్ట్రంలోనే లేదని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా లేకపోయే సరికి ఎంతో నష్టపోయామన్న భావనలో తెలంగాణలోని ప్రతి ఒక్కరూ ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలోని పనులతో పాటు తెలంగాణలోని ప్రతి పని కాంట్రాక్టు కూడా ఇవ్వాళ ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రికే దక్కుతుంది. డిప్యూటీ సీఎం 30 శాతం కమిషన్లు తీసుకొని పనులు చేస్తున్నారని సొంత పార్టీ ఎమ్మెల్యే చెప్తున్నారని విమర్శించారు. వ్యవసాయ శాఖ మంత్రి రుణమాఫీ కాలేదని చెప్తుంటే.. సీఎం మాత్రం మొత్తం రుణ మాఫీ అయిందంటారని కేటీఆర్ వ్యంగ్యంగా ఆరోపించారు. మంత్రులకి, ముఖ్యమంత్రికి శృతి లేదన్నారు. ఫలితంగా తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలైందని చెప్పారు. బీసీ సోదరులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని, సబ్ ప్లాన్ అమలు చేస్తామని, లక్ష కోట్ల బడ్జెట్ ఇస్తామని, ఐదు వందల శాతం బీసీ జనాభానను తగ్గించిందని మండిపడ్డారు. కేసీఆర్ చేయించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీ జనాభా 51.5 శాతం ఉంటే రేవంత్ చేసిన కుల గణన సర్వేలో మాత్రం ఐదున్నర శాతం తగ్గించి 46% కి బీసీ జనాభాను చూపిస్తుందని మండిపడ్డారు. తెలంగాణలోని ప్రతి వర్గాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఏడాది కాలంగా కేసులు పెట్టి వేధిస్తున్నా.. విచారణల పేరిట పిలిచి జైల్లో పెడతామని బెదిరిస్తున్నప్పటికీ, ప్రజా సమస్యల మీద రేవంత్ రెడ్డితో కొట్లాడామని.. భవిష్యత్తులో సైతం కొట్లాడుతామని ఈ సంధ్భంగా ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ హనీమూన్ టైం అయిపోయిందని ఎద్దేవా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో కళ్యాణ లక్ష్మి చెక్కులు ఇస్తున్న ఓ మంత్రిని తులం బంగారం ఏమైందని మహిళలు ప్రశ్నించిన విషయాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల గల్లాలు పట్టి ప్రజలు కొట్టే రోజులు దగ్గరలోనే ఉందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు స్థానిక సంస్థల్లో ఏకగ్రీవానికి కుట్రలు చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. ఈ కుతంత్రాలను గులాబీ దండు అడ్డుకుంటుందని ఆయన పేర్కొన్నారు. అయితే తాను త్వరలోనే ఖమ్మంలో పర్యటిస్తానని పార్టీ కేడర్‌కు ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టమైన హామీ ఇచ్చారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం...

ప్రయోజనాలకు అతీతంగా మేలు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణలో ముఖ్యమంత్రి భాగస్వామ్యమయ్యారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేశారన్నారు. మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, సంపత్ కుమార్, మాదిగ ఉపకులాల ప్రతినిధులు పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక సిఫార్సులపై, ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ల అంశంపై చర్చించారు. అనంతరం మంద కృష్ణ మాదిగ మీడియాతో మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా తమ పోరాటం కొనసాగుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాదిగలకు న్యాయం చేసేలా జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను ఆలస్యం చేయకుండా ఆమోదించారని ఆయన అన్నారు. రిజర్వేషన్ శాతం విషయంలో మాత్రం కొన్ని లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. కులాల చేర్పులు, మార్పుల్లో లోటుపాట్లపై వినతిపత్రం అందించినట్లు మంద కృష్ణ మాదిగ తెలిపారు. తాము మొదటి నుండి ఏబీసీడీ వర్గీకరణ కోసమే పోరాటం చేస్తున్నామని ఆయన అన్నారు. ఎస్సీ వర్గీకరణను 4 గ్రూపులుగా చేయాలని కోరినట్లు చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బీ గ్రూపులో ఉన్న వర్గాన్ని మొదటి గ్రూపులో చేర్చారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణలోని లోటుపాట్లను ముఖ్యమంత్రి సరిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంతో పోల్చితే ఏపీ లిక్కర్ స్కాం...

అప్పగించారని సీఎం రమేశ్ వివరించారు. ఐదేళ్లలో రూ. లక్ష కోట్లకు పైగా అమ్మకాలు జరిగాయని తెలిపారు. మొత్తం లావాదేవీలు పూర్తిగా నగదు రూపంలోనే జరిగాయని, ఒక్కటి కూడా డిజిటల్ ట్రాన్సాక్షన్ జరపలేదని అన్నారు. ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకున్నారని తెలిపారు.

## సుప్రీంకోర్టు వ్యాఖ్యలు వైసీపీకి...

వ్యక్తులు పార్టీలను ఎలా నడుపుతారని, ప్రజా ప్రతినిధులుగా ఎలా ఉంటారని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఈ నేపథ్యంలో చిలకలూరిపేట టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ... సుప్రీంకోర్టు వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు అని అన్నారు. హత్యా రాజకీయాల పునాదులపై వైసీపీని జగన్ నిర్మించారని విమర్శించారు. క్రిమినల్ కేసులు ఉన్నవారు పాలకులైతే రాష్ట్రం ఎలా ఉంటుందో గత ఐదేళ్లలో చూశామని ప్రత్తిపాటి అన్నారు. హత్యలు చేసి దర్జాగా పాలన సాగించారని... వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు ఇతరులపై బురద చల్లారని మండిపడ్డారు. అబద్ధాలతో ప్రజలను మోసం చేశారని... రాష్ట్రాన్ని అడ్డంగా దోచేసి, అప్పులకుప్పగా మార్చారని దుయ్యబట్టారు. సమాజంలో ఉండటానికే అర్హత లేని వ్యక్తులను అందలం ఎక్కిస్తే ఏమవుతుందో రాష్ట్ర ప్రజలు ఇప్పటికైనా గ్రహించాలని సూచించారు.

## అధికారుల దురుసు ప్రవర్తన కారణంగా ప్రభుత్వానికి...

వస్తోందన్నారు. సచివాలయంలో ప్రజా వ్యవహారాలపై సమాచార పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... పింఛన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారులతో కొంతమంది అధికారులు దురుసుగా ప్రవర్తించడం, దబాయించడం లాంటివి చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఇలా చేయడం వల్ల మంచి చేసినా ప్రజల్లో చెడ్డపేరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మనందరం ప్రజలకు జవాబుదారీ అనే విషయాన్ని తప్పకుండా గుర్తు పెట్టుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. మన వద్దకు వచ్చే ప్రజల బాధలు, సమస్యలను ఓపికతో వినడం ప్రధానం అని పేర్కొన్నారు. అధికారుల పనితీరును అంచనా వేయడంలో వారి ప్రవర్తన చాలా కీలకమని, దీన్ని గుర్తుపెట్టుకుని అందరూ పని చేయాలని తెలిపారు. ఇక రాబోయే రోజుల్లో ప్రభుత్వం చేస్తున్న పనుల పట్ల ప్రజలు ఏ మేరకు సంతృప్తిగా ఉన్నారనే అభిప్రాయాలను తెలుసుకునేందుకు ఒక వినూత్న పద్ధతిని తీసుకువస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తద్వారా ఏ విభాగం ఏ విధంగా పని చేస్తుంది... అధికారులు పనితీరు ఏంటి... లోపాలు ఎక్కడ ఉన్నాయి... అనే విషయాలపై ఒక అంచనా వస్తుందన్నారు.

**గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం..**

గిరిజన హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశం తమకు లేదని సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని ఆయన పేర్కొన్నారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని తెలిపారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందిస్తున్నామని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తేవడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయిందని ఆయన అన్నారు. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమ ప్రభుత్వానికి ఏమాత్రం లేదని సీఎం స్పష్టం చేశారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని, అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజనులను కోరారు. సమాజంలో అట్టడుగున ఉన్న గిరిజనుల అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

**ఆ బాలుడి ఫ్యామిలీకి అన్ని విధాలా అండగా ఉంటాం: సీఎం చంద్రబాబు**

ఏపీలోని శ్రీకాకుళం జిల్లా కాపుగోదాయవలసకు చెందిన 10 ఏళ్ల బాలుడు యువంత్ కు అరుదైన వ్యాధి (గిలియన్ బ్యారీ సిండ్రోమ్) కారణంగా బ్రెయిన్ డెడ్ అయింది. దాంతో బాలుడి తల్లిదండ్రులు అతని అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. దాంతో యువంత్ రెండు కళ్లు, రెండు కిడ్నీలు, లివర్ ను సేకరించిన డాక్టర్లు.. అవసరం ఉన్న కొందరికి వాటిని అమర్చారు. ఈ విధంగా మరణిస్తూ మరికొందరికి జీవితాన్ని ప్రసాదించిన యువంత్ మరణంపై తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. బాలుడి ఫ్యామిలీకి అన్ని విధాల అండగా ఉంటామని అన్నారు. యువంత్ ఫొటోను షేర్ చేసిన చంద్రబాబు... ఆరో తరగతి చదువుతున్న పదేళ్ల యువంత్ అకాల మరణం బాధాకరమని పేర్కొన్నారు. అల్లారుముద్దుగా పెంచుకున్న కుమారుడు పుట్టినరోజే బ్రెయిన్ డెడ్‌కు గురైతే ఆ బాధ వర్ణనాతీతమని అన్నారు. అయినా పుట్టెడు దు:ఖంలో ఉండి కూడా కొడుకు అవయవదానానికి అంగీకరించిన ఆ తల్లిదండ్రుల సామాజిక బాధ్యత, మానవతా దృక్పథం, మనోనిబ్బరం ఆదర్శనీయమని ప్రశంసించారు. ఆ ఫ్యామిలీకి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ.. ప్రభుత్వం వారిని అన్ని విధాలా ఆదుకుంటుందని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## మద్యం ధరల పెంపుపై...



వస్తాయని భయపడుతున్నారని చెప్పారు. ఇక కల్లు గీత కులాలకు 10 శాతం మద్యం షాపులు కేటాయించామని వివరించారు. బీసీలకు అన్యాయం చేస్తున్నారని.. అందులోభాగంగా కోర్టుల్లో కేసులు వేసి అడ్డుకోవాలని చూశారని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం150 కొత్త బ్రాండ్లు తెచ్చామన్నారు. ఏ మద్యం కావాలో వారే.. ఇండెంట్ పెట్టుకొంటారని వివరించారు. గతంలో మద్యం సిండికేట్ చేసి విక్రయాలు జరిపింది వైఎస్ జగనేనని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర గుర్తు చేశారు. డిస్టలరీలపై విజిలెన్స్ విచారణ జరుగుతుందన్నారు. బెల్ట్ షాపులనేవి లేవని చెప్పారు. ఓ వేళ బెల్ట్ షాపులు నిర్వహిస్తే మాత్రం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. గత ప్రభుత్వం మద్యం తాకట్టు పెట్టి రూ. 25 వేల కోట్లు అప్పు తెచ్చారని.. అందుకు సంబంధించిన ఇంకా రూ.13 వేల కోట్లు అప్పు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రతి నెల అప్పులు ఆటోమేటిక్‌గా చెల్లింపులు చేస్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## కుంభమేళలో 300 కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్




లక్నో, : సంక్రాంతి పండుగ రోజు నుంచి మహా కుంభమేళా మొదలైంది. త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు భక్తులు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. దీంతో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే మార్గాల్లో వందల కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జాం ఏర్పడింది. భారీ ట్రాఫిక్ జామ్‌ల కారణంగా మహా కుంభమేళాకు వెళ్లే వేలాది మంది భక్తులు రహదారులపై తిండి నీళ్లు లేక నానాయాతన పడుతున్నారు. మీడియా నివేదికల ప్రకారం, నిలిచిపోయిన వాహనాల క్యూ 300 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉన్నట్లు తెలుస్తోంది. వసంత పంచమి నాడు అమృత స్నాన సమయంలో జరిగిన తొక్కిసలాటలో మరణాల తరువాత ఇప్పుడు కుంభమేళాలో జనసమూహం తగ్గవచ్చని ఊహాగానాలు వచ్చాయి. కానీ ఇప్పుడు పరిస్థితి దీనికి విరుద్ధంగా కనిపిస్తోందిజ ఎందుకంటే ప్రతిరోజూ లక్షలాది మంది పవిత్ర స్నానం కోసం ప్రయాగ్‌రాజ్ వైపు వెళు తున్నారు.ట్రాఫిక్‌ను నియంత్రించడం కష్టమని భావించిన పోలీసులు, యుపి, పొరుగున ఉన్న మధ్యప్రదేశ్‌లోని అనేక జిల్లాల్లో ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే రహదారిపై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. సమాచారం ప్రకారం.. "ఈ రోజు ప్రయాగ్‌రాజ్ వైపు వెళ్లడం అసాధ్యం ఎందుకంటే 200-300 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఉంది" అని పోలీసులు తెలిపారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో రద్దీ కారణంగా ఈ జామ్ ఏర్పడిందని ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (రేవా జోన్) సాకేత్ ప్రకాష్ పాండే తెలిపారు. కొన్ని రోజుల్లో పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉందని, ప్రయాగ్‌రాజ్ పరిపాలన సమన్వయంతో మాత్రమే వాహనాలను అనుమతిస్తున్నట్లు ఆయన అన్నారు. "వాహనాలు 48 గంటలుగా నిలిచిపోయాయని చెబుతున్నారు. 50 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేయడానికి దాదాపు 10 నుండి 12 గంటలు పడుతోంది." అని ట్రాఫిక్‌లో చిక్కుకున్న ఒక వ్యక్తి తెలిపారువారణాసి, లక్నో, కాన్పూర్ నుండి ప్రయాగ్‌రాజ్ వెళ్లే మార్గాల్లో 25 కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. కుంభమేళా జరుగుతున్న నగరం లోపల కూడా దాదాపు ఏడు కిలోమీటర్ల పొడవునా జనసందోహం నెలకొంది. ఢిల్లీ, ముంబై, రాజస్థాన్, గుజరాత్ మొదలైన రాష్ట్రాల నుండి వచ్చే భక్తులు రద్దీలో చిక్కుకున్నారు. అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) కుల్దీప్ సింగ్ మాట్లాడుతూ.. జాతర స్థలానికి పెద్ద సంఖ్యలో వాహనాలు చేరుకోవడమే ఈ జామ్‌కు కారణమని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండటానికి, ప్రయాగ్‌రాజ్ సంగం రైల్వే స్టేషన్‌ను మూసివేశారు. ఇక్కడ గమనించవలసిన విషయం ఏమిటంటే ప్రయాగ్‌రాజ్ జంక్షన్ మూసివేశారని ప్రచారం జరుగుతుంది. ప్రయాగ్‌రాజ్ సంగం స్టేషన్ వెలుపల భారీ రద్దీ కారణంగా, ప్రయాణీకులు స్టేషన్ నుండి బయటకు రావడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల భక్తుల భారీ రద్దీని దృష్టిలో ఉంచుకుని దానిని మూసివేయాలని నిర్ణయించినట్లు రైల్వే అధికారి కుల్దీప్ తివారీ తెలిపారు.ఇతర రాష్ట్రాల నుండి ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే ప్రయాణికులు భయపడవద్దని రైల్వేలు స్పష్టం చేశాయి. మహా కుంభమేళా దృష్ట్యా, సాధారణ , ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. ప్రయాగ్‌రాజ్ నగరంలో సంగం స్టేషన్‌తో సహా మొత్తం 9 రైల్వే స్టేషన్లు ఉన్నాయి. దీనితో పాటు ప్రయాగ్‌రాజ్ సంగం స్టేషన్ మినహా మిగిలిన ఎనిమిది స్టేషన్ల నుండి రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నట్లు రైల్వే స్పష్టం చేసింది

## పంజాబ్‌లో సీఎంను తొలగించబోతున్నారా..?

న్యూఢిల్లీ: ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం నేపథ్యంలో ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ మంగళవారం ఢిల్లీలో పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఢిల్లీలోని కపుర్తలా హౌస్‌లో జరిగిన ఈ సమావేశం పలువురు రాజకీయ నాయకుల దృష్టిని తనవైపు తిప్పుకుంది. పంజాబ్ ఆప్ ఎమ్మెల్యేలతో కేజ్రీవాల్ ఎందుకు సమావేశమయ్యారనే దానిపై అనేక ఊహాగానాలు వెల్లువెత్తాయి. పంజాబ్ సీఎం భగవంత్ మాన్ స్థానంలో కొత్త వ్యక్తిని సీఎంగా నియమించబోతున్నారనే ప్రచారం జరిగింది. ముఖ్యంగా రాజౌరి గార్డెన్ నియోజకవర్గం నుంచి కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యే మంజిందర్ సింగ్ సిర్సా ఆప్ సమావేశంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పంజాబ్‌లో మాదకద్రవ్యాలను నియంత్రించడంలో, ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా నెలనెలా ప్రతి మహిళకు రూ.1000 అందజేయడంలో ఆప్ సర్కారు విఫలమైందని, ఈ వైఫల్యాలన్నింటిని భగవంత్ మాన్‌పై నెట్టేసి ఆయనను పదవీచ్యుతుడిని చేయాలని కేజ్రీవాల్ భావిస్తున్నారని ఆరోపించారు. భగవంత్ మాన్‌ను గద్దె దించి, ఢిల్లీ సీఎం పీఠంపై కూర్చోవాలనేది కేజ్రీవాల్ ఉపాయమని అన్నారు. సమావేశం అనంతరం బయటికి వచ్చిన పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌ను సిర్సా కామెంట్స్‌పై ప్రశ్నించగా.. ఆయన బిగ్గరగా నవ్వారు. ఆ తర్వాత మాట్లాడుతూ.. 'వాళ్లు (బీజేపీ నేతలు) వాళ్లకు ఇష్టం వచ్చింది చెప్పుకోనివ్వండి' అన్నారు. పంజాబ్‌లో అర్హురాలైన ప్రతి మహిళ రూ.1000 అందుకోబోతోందని హామీ ఇచ్చారు. అదేవిధంగా పంజాబ్‌లో 20 మంది ఆప్ ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా చేసిన వ్యాఖ్యలపై కూడా భగవంత్ మాన్ స్పందించారు. కాంగ్రెస్ నేత ప్రతాప్ సింగ్ బజ్వా తనతో 20 మంది ఆప్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని గత మూడేళ్లుగా చెబుతున్నారని, ముందుగా ఆయన ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి ఎన్ని సీట్లో గెలిచిందో లెక్కబెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. ఎందుకంటే ఢిల్లీలో వరుసగా 15 ఏళు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. వరుసగా గత మూడు అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా గెలుచుకోలేకపోయింది. అయితే ఈసారి ఓటు షేర్‌ను మాత్రం పెంచుకోగలిగింది.




## మనమే గొప్ప తెలివైనవాళ్లం అనుకుంటాం కానీ..

తాజాగా నటి కరీనా ఇన్‌స్టా వేదికగా కపూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'జీవితంలో మనం అనుకునే సిద్ధాంతాలు, ఊహలు ఏవీ నిజాలు కావు. ఇతరుల కంటే మనమే గొప్ప తెలివైనవాళ్లం అనుకుంటాం. సందర్భం వచ్చినపుడు జీవితం మన మెడలు వంచి గుణపాఠాలు చెబుతుంది" అని బాలీవుడ్ నటి కరీనా కపూర్ తన ఇన్‌స్టాగ్రాం స్టోరీలో హార్ట్ ఈమోజీతో పోస్టు చేశారు. తన భర్త సైఫ్‌అలీఖాన్‌పై ఇటీవల ఓ ఆగంతుకుడు కత్తితో దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమె పెట్టిన ఈ పోస్టులో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. "ఈ పెళ్లిళ్లు, విడాకులు, ఆందోళనలు, పిల్లలు పుట్టడం, ఆత్మీయుల మరణాలు, పిల్లల పెంపకం.. ఇవన్నీ మనదాకా వస్తేనే పూర్తిగా అర్థమవుతాయి. గత నెల 16న సైఫ్‌పై దాడి జరిగిన రోజు లైఫ్ అంటే ఏంటో తెలిసింది. మా కుటుంబానికి ఎంతో సవాలుతో కూడిన రోజు అది. ఏమి జరిగిందో ఇప్పటికీ మాకు పూర్తిగా అర్థం కావడం లేదు. ఈ కష్ట సమయంలో కనికరం లేని ఊహాగానాలు, కథనాలకు దూరంగా ఉండాలని మీడియాకు, ఫొటోగ్రాఫర్లకు మనవి చేస్తున్నా" ఆమె వ్యాఖ్యానించారు.

## నవంబర్ నుంచి 'దేవర2' షూటింగ్?



ఎన్టీఆర్ హీరోగా నటించిన 'దేవర' భారీ అంచనాల మధ్య వచ్చి బాక్సాఫీస్ దండయాత్ర చేసింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమాకు భారీ కలెక్షన్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, 'దేవర పార్ట్-2' స్క్రిప్ట్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి. స్క్రీన్ ప్లే, కీలక సన్నివేశాలను ఆసక్తికరంగా మలిచేందుకు డైరెక్టర్ కొరటాల శివ, తన టీమ్‌తో గత కొన్ని వారాలుగా వర్క్ చేస్తున్నారు. అయితే ఈ ఏడాది నవంబర్ నుంచి ఈ సినిమా షూటింగ్ ప్రారంభమవుతుందని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇంకా అధికారిక అప్‌డేట్ రానప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం ఈ వార్త వైరల్‌గా మారింది. కాగా ఈ మూవీలో జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటించారు. సైఫ్‌అలీ ఖాన్ విలన్ పాత్ర పోషించారు. అనిరుధ్ మ్యూజిక్ అందించారు. అలాగే, ఈ చిత్రంలో శ్రీకాంత్, ప్రకాష్ రాజ్, అజయ్, మురళీ శర్మ ఇతర కీలక పాత్రల్లో నటించారు. తాజాగా 'వార్-2' షూటింగ్ పూర్తిచేసుకున్న ఎన్టీఆర్, ప్రస్తుతం ప్రశాంత్ నీల్‌తో చేసే సినిమాపై దృష్టి పెట్టారు.

## శివరాత్రి కానుకగా 'మజాకా'




పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. మేకర్స్ మజాకా రిలీజ్ డేట్‌ని ప్రకటించారు. హైలీ ఎంటర్‌టైనింగ్ మూవీ మజాకా శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న థియేటర్లలో గ్రాండ్ గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సందీప్ కిషన్, రీతు వర్మ స్టయిలిష్ అండ్ కలర్‌ఫుల్ డ్యాన్స్ మూమెంట్ అందరినీ ఆకట్టుకుంది. మాస్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో త్రినాధ రావు నక్కిన మరోసారి తన మార్క్ చూపించబోతున్నారు. త్రినాధ రావు నక్కినతో విజయవంతమైన ప్రాజెక్టులలో కలిసి పనిచేసిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే. డైలాగ్స్ రాస్తున్నారు.

## ప్రజారాజ్యం జనసేనగా మారింది..



"విశ్వక్ తండ్రి కరాటే రాజు 'ప్రజారాజ్యం' సమయంలో రాజకీయంగా కీలకంగా ఉండేవారు. ఆయన ఎప్పటి నుంచో నాకు తెలుసు అంటూ చిరంజీవి ప్రజారాజ్యం పేరు ప్రస్తావించగానే అభిమానులు విపరీతంగా కేరింతలు కొట్టారు. ఆపై ఆయన మాట్లాడుతూ ప్రజారాజ్యం.. జనసేనగా రూపాంతరం చెందింది అందుకు ఆనందంగా ఉంది. అప్పుడు కరాటే రాజుకి అవకాశం ఇచ్చా. కానీ, పరిస్థితులు మారాయి" అని ఆ రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరు. విశ్వక్‌సేన్ హీరోగా నటించిన చిత్రం 'లైలా'. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన వేడుకకు చిరంజీవి ముఖ్య అతిథిగా, దర్శకుడు అనిల్ రావిపూడి ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. చిరంజీవి మాట్లాడుతూ "ఈ సినిమా ట్రైలర్ చూశాక ఎక్కడో దాగున్న కోరికలు పైకొచ్చాయి. లేడీ గెటప్పులో విశ్వక్ బాగున్నాడు. నిజంగా విశ్వక్ అమ్మాయి అయి ఉంటే గుండె జారి గల్లంతు అయ్యేదేమో. లేడీ గెటప్పులో నేను ఓ సినిమా చేశా, రాజేంద్ర ప్రసాద్ ఓ సినిమాలో చేశాడు. అవన్నీ బాగా ఆడాయి. ఈ సినిమా కూడా తప్పకుండా హిట్ అవుతుంది. విశ్వక్‌సేన్ ఇండస్ట్రీలో జెండా పాతాలి." అని చిరంజీవి అన్నారు.

## బాలకృష్ణని సత్కరించిన సినీ ప్రముఖులు..

తెలుగు చలనచిత్ర పరిశ్రమకు విశేష సేవలు అందించిన ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే, బసవతారకం కాన్సర్ హాస్పిటల్ చైర్మన్ నందమూరి బాలకృష్ణకి భారత ప్రభుత్వంచే పద్మ భూషణ్ పురస్కారం ప్రకటించబడిన సందర్భంగా, తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు నందమూరి బాలకృష్ణ నివాసానికి వెళ్లి ఆయనకు అభినందనలు తెలిపారు. తెలుగు ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పి.భరత్ భూషణ్, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కెఎల్ దామోదర్ ప్రసాద్, కార్యదర్శి తుమ్మల ప్రసన్న కుమార్, మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మాదాల రవి, తెలంగాణ స్టేట్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి కె అనుపమ్ రెడ్డి, తెలుగు ఫిలిం ఇండస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్ కుమార్, కార్యదర్శి కె. అమ్మిరాజు, కోశాధికారి వి సురేష్, తెలుగు సినీ రైటర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఉమర్జీ అనురాధ తదితర మొత్తం ఇండస్ట్రీ నుండి 10 అసోసియేషన్‌లు, యూనియన్‌లు నందమూరి బాలకృష్ణని కలసి ఆయనకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. వారంతా కలిసి త్వరలో నందమూరి బాలకృష్ణని సన్మానించేందుకు తెలుగు చిత్ర పరిశ్రమ ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలియజేశారు. ఈ సందర్భంగా సినీ ప్రముఖులు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ నటుడిగానే కాదు, సినీ పరిశ్రమకు చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు దక్కడం ఎంతో గర్వించదగ్గ విషయం అని అన్నారు. పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ%ి% ఈ అవార్డు నాకు, మా కుటుంబానికే కాదు, తెలుగు సినీ పరిశ్రమకు వచ్చిన గౌరవం. ఇది నాకు మరింత బాధ్యతను పెంచింది అని తెలిపారు.



OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036